తొలి వెలుగు
శుక్రవారం, 14 జనవరి 2022
www.tolivelugu.com
హైదరాబాద్ డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)

## బూస్టర్.. సూపర్




హైదరాబాద్, తొలివెలుగు: రోజురోజుకు పెరుగుతున్న కరోనా తో ఎప్పుడుఏ ప్రళయం ముంచుకొస్తుందో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్ బయోటెక్ గుడ్ న్యూస్ చెప్పింది. ఒమిక్రాన్‌పై కొవాగ్జిన్ బూస్టర్ టీకా ప్రభావవంతంగా పనిచేస్తున్నట్లు వెల్లడించింది. డెల్టాతో పాటు ఒమిక్రాన్ ను ఎదుర్కొనే యాంటీబాడీలు బూస్టర్ డోసుతో గణనీయంగా ఉత్పత్తి అవుతున్నాయనిస్పష్టంచేసింది.ముఖ్యంగాడెల్టా వేరియంట్‌పై 100శాతం సామర్థ్యం చూపుతుందం టున్నారు నిపుణులు. ఒమిక్రాన్‌పై90శాతం ప్రభావశీలత చూపించినట్లు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## స్పేస్.. న్యూ బాస్

నెల్లూరు, తొలివెలుగు:



భారతఅంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కి కొత్త చైర్మన్ నియామకం కానున్నారు. సీనియర్ శాస్త్రవేత్త,రాకెట్ ఇంజనీరింగ్ నిపుణుడు ఎస్ సోమనాథ్‌ని చైర్మన్‌గా నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత చైర్మన్‌గా ఉన్న కే.శివన్ పదవీకాలం జనవరి 14తో ముగుస్తుంది.దీంతో ఆ స్థానంలో సోమనాథ్‌ను ఎంపిక చేశారు. వాస్తవానికి శివన్ పదవీకాలం గతేడాదే ముగిసింది. కానీ ప్రభుత్వం ఏడాదిపాటు పొడిగించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

● రిస్క్ కేటీఆర్‌గా మారిన...

# ఆస్క్ కేటీఆర్



హైదరాబాద్, తొలివెలుగు: రైతులపై టీఆర్ఎస్ సర్కార్‌కు ఎంత ప్రేమో మరోసారి బయటపడింది. అన్నదాతల సమస్యలపై మీడియా ముందు గొప్పలకు పోయి ఛాలెంజ్ చేసిన కేటీఆర్.. రేవంత్ ప్రతి సవాల్‌పై గమ్మునుండిపోయారు. "రైతు ఛాలెంజ్" పేరుతో ఇద్దర్నీ లైవ్ డిబేట్ కోసం ఆహ్వానిస్తే.. రేవంత్ రెడ్డి సరేనని తొలివెలుగు స్టూడియోకు వచ్చారు.కానీ.. కేటీఆర్ మాత్రం సరిగ్గాఅదే టైమ్‌లో ఆస్క్ కేటీఆర్ రాజకీయం నడిపారు. ఈ నేపథ్యంలో తొలివెలుగు స్టూడియోకు వెళ్తే రిస్క్‌లో పడతామని కేటీఆర్ భావించి ఉంటారనే విమర్శలు వస్తున్నాయి. అయితే.. చర్చకు రాకుండా ట్విట్టర్ లో ఉన్న ఆయనకు అక్కడ కూడా చుక్కలే కనపడ్డాయి.రైతు సమస్యలపై చర్చించేందుకు కేటీఆర్ కోసం తొలివెలుగు స్టూడియోలో చైర్ వేస్తే.. ఆయన ట్విట్టర్ లో సిట్టింగ్ వేశారు. నెటిజన్స్ ప్రశ్నలకు సమాధానాలు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/










# నేనొచ్చా.. నువ్వెక్కడ?



## ఛాలెంజ్ నుంచి జారుకున్న కేటీఆర్



రైతు ఛాలెంజ్

కేటీఆర్ Vs రేవంత్

చెప్పినట్లుగా తొలివెలుగు స్టూడియోకు రేవంత్
కేటీఆర్ కోసం.. ఎదురుచూసిన తొలివెలుగు
తొలివెలుగు డిబేట్ టైమ్‌లోనే..
ఆస్క్ కేటీఆర్ అంటూ హడావుడి
డిబేట్‌కు ఎందుకు వెళ్లలేదని నిలదీసిన నెటిజన్స్
ఎన్నాళ్లు దాక్కుంటారని రేవంత్ చురక
నో వైట్ ఛాలెంజ్.. ఓన్లీ రైతు సమస్యలే!
ఎప్పుడైనా సరే.. ఎక్కడికైనా సరే..

తొలివెలుగు స్టూడియోలో

### నిజాంకే దిక్కు లేదు.. నువ్వెంత!!

ఆనాడు కోట్ల ఆస్తులు, లక్షల ఎకరాలు ఉన్న నిజామే.. ఎలాంటి ఆస్తులు లేని అత్యంత సామాన్యులు అయిన కొమురం భీం, చాకలి ఐలమ్మ, తుర్రే బాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, సురవరం ప్రతాప్ రెడ్డి లాంటి వీరుల పోరాటానికి తలవంచక తప్పలేదు. భారీ సైన్యం ఉన్నా కూడా చేతికందిన ఆయుధాలతో వణికించారు. నిజాంల పైజామాలు తడిచాయన్న చరిత్ర చదవలేదా కేసీఆర్. ఎంతటి నియంత అయినా ఒకనాడు కాల గర్భంలో కలిసిపోక తప్పదు- రేవంత్ రెడ్డి

హైదరాబాద్, తొలివెలుగు: సవాల్‌చేసినవెంటనే ప్రతి సవాల్ వస్తే ఎవరైనా ఏం చేస్తారు.రా.. తేల్చుకుందాం అని ముందుకు దూకుతారు. అదేంటో.. కేటీఆర్ మాత్రం వెనకడుగేశారు. రైతు సమస్యలపై చర్చించేందుకు తొలివెలుగు ఏర్పాటు చేసిన డిబేట్‌కు రేవంత్ రెడ్డి రాగా.. కేటీఆర్ మాత్రం సైడయ్యారు. ఇన్నేళ్లుగాఉన్నసమస్యలకు తొలివెలుగు వేదికగా పరిష్కారం దొరుకుతుందని అనుకున్న ప్రజలకు నిరాశనే మిగిల్చారు. ఇన్నేళ్ల కేసీఆర్ పాలనలోబాగుపడిందిఎవరంటే టీఆర్ఎస్ నేతలే అనేది విపక్షాల వాదన. అన్నదాతల ఆక్రందనలు..నిరుద్యోగుల ఎదురు చూపులు..ఉద్యోగ,ఉపాధ్యాయుల కష్టాలు.. ఇలా ఒక్కరేంటి..? రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమస్యలే. వాటన్నింటిపై చర్చించి ఓ పరిష్కారం మార్గం ఆలోచించాల్సింది పోయి.. సవాల్ చేసిన కేటీఆర్ తప్పించుకోవడం ఏంటని కడిగిపారేస్తున్నారు ప్రజలు. చెప్పినట్లుగా తొలివెలుగు స్టూడియోకు వచ్చిన రేవంత్ రెడ్డి కేటీఆర్ ఎక్కడ అనిఅడిగారు. కేటీఆర్ వస్తారేమోననిచాలాసేపువెయిట్ చేశారు. ఒకవేళ ఆయన బిజీగా ఉంటే..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

● కరోనా అలర్ట్..

## సీఎంలకు పీఎం సూచన




ఢిల్లీ, తొలివెలుగు:దేశంలో కరోనా విజృంభణ నేపథ్యంలో ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల సీఎంలతో సమీక్ష నిర్వహించారు. ఆయా రాష్ట్రాల్లో కరోనా పరిస్థితిపై ఆరా తీశారు. వైరస్ ను అదుపు చేసేందుకు ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు, వ్యాక్సినేషన్ మొదలైన అంశాలపై చర్చించారు. కేంద్రం గతంలో విడుదల చేసిన 23 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వాలు సద్వినియోగం చేసుకున్నాయన్నారు మోడీ. ఆరోగ్య రంగంలో మౌలిక వసతులను మెరుగుపరిచాయని కొనియాడారు. సామాన్యుల ఆర్థిక పరిస్థితులకు విఘాతం కలగకుండా కరోనా నివారణ చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## విలయమా... ప్రళయమా?

ఢిల్లీ, తొలివెలుగు :

భారత్‌లో కరోనా ప్రళయాన్ని తలపిస్తోంది. ప్రతీరోజు నమోదవుతున్న కేసులు వైద్య నిపుణులను సైతం చెమటలు పట్టిస్తున్నాయి. అసలు ఈ మహమ్మారి వ్యాప్తిని అంచనా వేయలేక పోతున్నారు. గురువారం 2,47,417 మంది కరోనా బారిన పడ్డారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒక్కరోజులోనే 50వేలకు పైగా కేసులు పెరిగాయి. మరోవైపు కరోనా దాటికి 380 మంది మృతిచెందారు.కొత్తగా 84,825మంది కరోనా నుంచి కోలు కున్నా రు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకు 3,63,17,927 కరోనా కేసులు నమోదయ్యాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఒమిక్రాన్.. కేరాఫ్ పింక్ వైరస్

హైదరాబాద్, తొలివెలుగు:

**- ఆర్ఎస్ ప్రవీణ్ ఫైర్**



కరోనారూల్స్‌తో ప్రతిపక్షాల ప్రోగ్రామ్స్‌నిఅడ్డుకుంటోందిప్రభుత్వం. కానీ.. టీఆర్ఎస్ కార్యక్రమాలకు మాత్రంఎలాంటిఅడ్డంకులు లేవు. మాస్క్‌లు లేకుండా గులాబీ దళం గుంపులుగుంపులుగా తిరిగుతున్నా అడిగేవాడు లేదు. తమకు ఎదురు ఎవరు అనే ధైర్యంతో ఇష్టం వచ్చినట్లు రెచ్చిపోతున్నా పోలీసులు కళ్లప్పగించి చూడడమే తప్ప ఏం చేయలేనిపరిస్థితి.ఇదే విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు బీఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. తెలంగాణలో కేవలం ప్రతిపక్షాలకు మాత్రమే ఒమిక్రాన్ రూల్స్ వర్తిస్తాయా? అని ట్విట్టర్ లో ప్రశ్నించారు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మృగాడా నువ్వు మారవా?

● **రాజస్థాన్‌లో మరో నిర్భయ**

జైపూర్, తొలివెలుగు: చట్టాల్లో ఉన్న లోపమో.. మృగాళ్లు బరితెగించారో తెలియదు కానీ..అబలకు అభయం మాత్రం దొరకడం లేదు. దుర్మార్గుల చేతుల్లో నలిగిపోతున్న చిన్నారుల గురించి, మహిళల గురించి వార్త లేకుండా రోజుగడవడం లేదు. ఒక నిర్భయ, మరొక దిశ ఘటనలను గుర్తు చేసేలా రాజస్థాన్‌లో ఓ బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. అల్వార్ జిల్లాలో పదహారేళ్ల బాలిక అఘాయిత్యానికి గురైంది. అల్వారా పట్టణంలోని తిజారా ఫ్లైఓవర్ కింద పదహారేళ్ల బాలిక రక్తపు మడుగులో పడి ఉండటాన్ని స్థానికంగా ఉన్న పోలీసులు గమనించారు. దీంతో వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. బాధిత బాలికకు చికిత్స చేసిన వైద్యులు బాలిక

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తల్లిదండ్రులు జాగ్రత్త

ఢిల్లీ, తొలివెలుగు:కరోనా రక్కసి మరోసారి రెక్కలు చాస్తోంది. మొన్నటి వరకు తగ్గుముఖం పట్టి దేశ వ్యాప్తంగా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోని పలు రాష్ట్రాల్లో ఒమిక్రాన్ వ్యాప్తి నేపథ్యంలో కేసులు భారీగా నమోదవుతున్నాయి. అయితే తాజా నివేదిక ప్రకారం కరోనా వైరస్ పిల్లలపై కూడా దాని ప్రభావంచూపుతోంది. చిన్నారుల్లో కడుపునొప్పి, జ్వరం, వాంతులు, విరేచనాలు లాంటివి ఉంటే

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అన్నీ అబద్ధాలే.. అంతా డ్రామాలే

**ఉచిత ఎరువులు ఎప్పుడు?**
**రుణమాఫీ అమలు చేస్తారా? లేదా?**
**లేఖలో నిలదీసిన సంజయ్**

**కేసీఆర్‌కు బండి బహిరంగ లేఖ**





హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో ఉద్యోగులు, రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు పలు సమస్యలను లేఖలో ప్రస్తావించారు. రైతాంగ ప్రయోజనాలకు కేంద్ర ప్రభుత్వం విఘాతం కలిగిస్తోందంటూ ప్రధానికి కేసీఆర్ రాసిన పచ్చి అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేదిగా ఉందన్నారు. 317జీవోను సవరించాలంటూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన భారతీయ జనతా పార్టీ తీవ్రమైన ఉద్యమాలు చేస్తోందని.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలనిడిమాండ్ చేశారు. నిరుద్యోగుల పక్షాన మహోద్యమానికి శ్రీకారం చుడితూ ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తున్న తరుణంలో వాటిని దారి మళ్లించేందుకే ప్రధానికి సీఎం బహిరంగ లేఖ పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని అన్నారు. మీరు అనుసరిస్తున్న విధానాలు, తీసుకుంటున్న నిర్ణయాల మూలంగా ఆనందంగా సంక్రాంతి పండుగ చేసుకోవాల్సిన రైతులు, నిరుద్యోగులు,ఉద్యోగులు,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కళ్లు పోతాయి!

హైదరాబాద్, తొలివెలుగు: టీఆర్ఎస్ బీజేపీ మాటల యుద్ధంమరింత ముదురుతోంది. కేసీఆర్ ను జైల్లో వేస్తామని బండి సంజయ్ ప్రకటన చేసిన కొన్ని గంటలకే దేశంలో బీజేపీ ని కూకటివేళ్లతో పెకిలిస్తామని కేసీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడు మంత్రుల వంతు. బండి వ్యాఖ్యలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ కౌంటర్ ఇచ్చారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడడం ఆపాలంటూ మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ మీద చేయ్యేస్తే తెలంగాణ ప్రజలు ఉరికించి కొడతారని హెచ్చరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

